# కార్తిక ఏకాదశి ప్రత్యేక హారతి

సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



సర్వం శ్రీసాయి

*కార్తీక ఏకాదశి సందర్భంగా పాండురంగ విఠల్ చిత్రపటం సమాధి మందిరంలో ఉంచి, ధూప్ ఆరతిలో విఠల్ ప్రత్యేక ఆరతి పాట గానం చేస్తారు.

సాయిబాబా, పాండురంగ హారతులు

*ఈ రోజు శిరిడీ సమాధి మందిరంలో

## కార్తిక ఏకాదశి ప్రత్యేక హారతి

సమాధి ముందు పండరి విఠలుని ఛాయాచిత్రం ఉంచుతారు

మన సాయినాథుల వారికి పూలమాలలతో పాటు తులసీ దళ మాలా, స్వర్ణ ( బంగారు ) దండతో అలంకరిస్తారు.

ఈ అలంకారం కాకడ ఆరతి తరువాత నుండి శేజ్ ఆరతి ముందు వరకు ఉంటుంది.

మన సాయికి కాకడ ఆరతి, తుకారాముని పాండురంగ అభంగంతో మొదలైన విధంగానే శేజ్ ఆరతిలో తుకారాముని పాండురంగ అభంగంతో ముగుస్తుంది.

సాయికి ఆరతులు ఎక్కువగా పాండురంగ పరంగానే ఉంటాయి.

దాసగణు మహారాజ్ ప్రముఖ అభంగము

శిరిడీ మాఝే పండరపుర - సాయిబాబా రమావర

బాబా రమావర - సాయిబాబా రమావర

శిరిడి గ్రామము నాకు పండరీపురము వంటిది  సాయి బాబాయే

 రమావరుడైన విఠలుడు.

అని దాసగణు కీర్తిస్తారు.

సాయియే విఠలుడు -

విఠలుడే సాయి

ఎందరికో బాబా విఠల దర్శనమిచ్చారు కదా!

అక్కడి వాడే ఇక్కడ ఉన్నాడు

ఇక్కడి వాడే అక్కడ ఉన్నాడు

అక్కడ ఉండే పాండురంగడుఇక్కడ ఉన్నాడు

ఇక్కడ ఉన్న సాయినాథుడు అక్కడ ఉన్నాడు

పండరిపురంలో విఠలుని ఆరతి పాటను, శిరిడీలో మన సాయికి ధూప్ ఆరతిలో పాడుతారు

కార్తీక ఏకాదశి

సందర్భంగా ఈ ప్రత్యేక ఆరతి పాటను ధూప్ ఆరతిలో

" ఆరతి సాయిబాబా " లో

" ఇచ్ఛితా దీనచాతక నిర్మలతోయ నిజ సూఖ "

తరువాత

శిరిడీ మాఝే పండరపుర

సాయిబాబా రమావర

ముందుగా పాడుతారు

పాండురంగ విఠల్ ఆరతి పాట మన సాయి భక్తుల కోసం

యుగె అఠావిశ విఠేవరి ఉభా

వామాంగి రఖుమాయి దిశ దివ్య శోభా

పుండలీక భేటి పరబ్రహ్మ ఆలే గా
చరిణి వాహే భీమా ఉద్ధరి జగా

జయదేవ జయదేవ
జయ పాండురంగ
హో హరి పాండురంగ

రుఖుమాయి వల్లభ రాయిచ్యా వల్లభ  పావే జివలాగ  జయదేవ జయదేవ

తులసీమాలా గాళ కర్ తేవుని ఘటి
కాస్సే పీతాంబర కస్తూరి లల్లాటి
దేప్ సురవర్ నిత్య యేటి భేటి
గరుడ హనుమంత పుడే ఉచే రహతి

జయదేవ జయదేవ జయ పాండురంగ
హోం హరి పాండురంగ
రఖుమాయి వల్లభ రాయిచ్యా వల్లభ
  పావే జివలాగ జయదేవ జయదేవ

ధన్య వేణునాద అనుక్షేత్రపాల
సువర్ణాచి కమలే వనమాళ గళ
రాయి రఖుమాభాయి రాణియా సకల
ఓవాళితి రాజ విఠోబా సావళ

జయదేవ జయదేవ జయ పాండురంగ

హో హరి పాండురంగ

రుఖుమాయి వల్లభ రాయిచ్యా వల్లభ

పావే జివలాగ  జయదేవ జయదేవ

ఓవాళు ఆరత్యా కురువంద్యా యేటి

చంద్రభాగ మాజి సోడునియా దేటి

దిండ్యా పతాక వైష్ణవ నాచ టి

పండరీచ మహిమ ద్వారతీత మహిమ వర్ణావా కీర్తి

జయదేవ జయదేవ జయ పాండురంగ

హో హరి పాండురంగ

రుఖుమాయి వల్లభ రాయిచ్యా వల్లభ

పావే జివలాగ జయదేవ జయదేవ

ఆషాడ కార్తీకి భక్తజన యేతి

హో సాధుజన యేతి

చంద్రభాగే మాజి

స్నానే జే కరితి

దర్శన హే మాత్రే

తాయస్ హోయ ముక్తి

కేశవసి నామదేవ మాధవాసి నామదేవ

భావేస్ ఓవాళితి

జయదేవ జయదేవ

జయదేవ జయదేవ జయ పాండురంగ

హో హరి పాండురంగ

రుఖుమాయి వల్లభ రాయిచ్యా వల్లభ

పావే జివలాగ జయదేవ జయదేవ

పాండురంగ హారతికి తెలుగు అర్థం, భావము.

మొదటి చరణం - భక్త జనోద్ధరణ కొరకు ఆ విఠలుడు ఆ ఇటుకరాయి మీద ఎన్నో ఏళ్ళనుండి నిలబడి ఉన్నాడు

జగన్మాత రుక్మిణి విఠలుని ఎడమ వైపు నిలబడి ఉన్న దృశ్యం ఎంత మనోహరం.

సాక్షాత్తు ఆ పరబ్రహ్మస్వరూపుడు
తన భక్తుడైన పుండలీకుని అనుగ్రహించుటకొరకు
ఈ భువిపై దిగివచ్చెను
పవిత్ర చంద్రభాగా (భీమా )నది ఆ పరమాత్ముని చరణాలయందు ప్రవహిస్తూ ఈ లోకాన్ని పావనం చేస్తున్నది

జయదేవ జయదేవ జయపాండురంగా రుక్మిణీ వల్లభా! మాతా రాధా
(రాయిచా ) వల్లభా
నీకు ప్రియమైన భక్తులను ఆశీర్వదించు.
జయదేవ జయదేవ

2. ఆ స్వామి విఠలుడు తన కంఠమున, తనకు ప్రియమైన తులసీమాలను ధరించి శోభించుచున్నాడు.
ఆ ప్రభువు తన రెండు హస్తములను తన నడుమునకు చేర్చి ఉన్నాడు.
మంగళకరమైన ఆయన శిరస్సు నుదురుభాగం కస్తూరి తిలకముతో ప్రకాశించుచున్నది
3. పచ్చని పకృతి వనములనుండి మధురమైన
వేణుగాన ధ్వనులు వినబడుచున్నవి. బంగారు పద్మములు మరియు అనేకరకములైన వన పుష్ప హారములతో ఆయన మెడభాగం ఎంతో శోభాయమానంగా నిండుగా కనిపిస్తున్నది
ఆ స్వామి తమ సన్నిధికి చేరగానే ప్రియ సఖులైన రాధా, రుక్మిణి మాతలు ఆ విఠలునికి హారతులు సమర్పిస్తున్నారు
జయదేవ జయదేవ
4. ఆరతి అర్చనలు ముగిసిన పిదప ఆ హారతి మట్టి ప్రమిదలు చంద్రభాగ నదిలో వేసిన పిదప అవి
అర్ధ చంద్రాకార ఆకృతిలో తెలియాడిన ఆ దృశ్యం
కనువిందు చేస్తుంది
పరమ ఆనందంతో విష్ణు భక్తులు చేత ధ్వజములు,
రంగు రంగు వస్త్రాల
అలంకరణలు చేతపట్టుకొని భక్తి పారవశ్యంతో నృత్యం చేయుచున్నారు. అటువంటి నయానందకరమైన మనోహర దృశ్యములను
ఎలా యేమని వర్ణించగలను?
జయదేవ జయదేవ జయ పాండురంగా

యే మనుష్యః మాం ఆశ్రతః!

తాస్ సర్వేస్యః కర్మ వినాశనః లబై!!